# జయము జయము ఇక జనులాల

**రచన:** శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య
**రాగం:** సావేరి
**తాళం:** ఆది తాళం
**క్రియలు:** 8

**పల్లవి:**
జయము జయము ఇక జనులాల| — 2 — 1
భయములు వాసెను బ్రదికితి మిపుడు||
||జయము|| — 2

**చరణం 1:**
ఘన నరసింహుడు కంభమున వెడలె| — 2
దనుజులు సమసిరి ధరవెలసె|
పొనిగె నధర్మము భూభారమణగె| — 2
మునుల తపము లిమ్ముల నీడేరె||
||జయము|| — 2

**చరణం 2:**
గరిమతో విష్ణుడు గద్దెపై నిలిచె| — 2
హిరణ్య కశిపుని ఏపడచె|
అరసి ప్రహ్లాదుని అన్నిటా మన్నించె| — 2
హరుడును బ్రహ్మయు అదె కొలిచేరు||
||జయము|| — 2

**చరణం 3:**
అహోబలేశుడు సిరి నంకమున ధరించె| — 2
బహుగతి శుభములు పాటిల్లె|
ఇహపరము లొసగె నిందును నందును| — 2
విహరించెను శ్రీవేంకటగిరిని||

జయము జయము ఇక జనులాల| — 2
భయములు వాసెను బ్రదికితి మిపుడు||
||జయము|| — 4